# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

37 - ఆజ్ఞలన్నిటిలో ప్రధానమైనది

(THE MOST IMPORTANT COMMANDMENT OF ALL)



సమర్పించినవారు

బైబిల్

కథలు

చదవండి

రంగులు

వేయండి

**Bible Stories for Children to Read and Color**

# 37 - ఆజ్ఞలన్నిటిలో ప్రధానమైనది

(THE MOST IMPORTANT COMMANDMENT OF ALL)



# 37 - ఆజ్ఞలన్నిటిలో ప్రధానమైనది

(THE MOST IMPORTANT COMMANDMENT OF ALL)

*మత్తయి 22:35-40*

అనేకసార్లు అనేకమంది యేసు దగ్గరకు వచ్చి ఎన్నో ప్రశ్నలు వేసేవారు. వారిలో అనేకమంది, ఎలా రక్షింపబడాలని మరియు పరలోకమునకు ఎలా వెళ్ళాలో తెలుసుకొన గోరేవారు. ఆయన శత్రువులైతే ఆయనను చిక్కులు పెట్టి ప్రజలఎదుట ఆయనను వెర్రివానిని చేయవలెనని కొన్నిసార్లు ప్రయత్నించెడివారు.

ధర్మశాస్త్రోపదేశకులు ధర్మశాస్త్రములో ఏది ప్రధానమైన ఆజ్ఞ అను విషయములో ఏకాభిప్రాయమునకు రాలేకపోయిరి. దీనికి యేసుకూడా సమాధానము చెప్పలేడని తలంచి వారు యేసునొద్దకువచ్చిరి. కాని యేసు వారికి సరైన సమాధానము ఇచ్చెను. మనము అనేక ప్రాముఖ్యమైన విషయములు చేయాలని ధర్మశాస్త్రము మనలను అదేశిస్తున్నది, కాని అత్యంత ప్రాముఖ్యమైనది మరియు బహుగొప్పదియైన ఆజ్ఞ ఏదనగా ఎల్లప్పుడు దేవుని ప్రేమించుట మరియు రెండవ ప్రాముఖ్యమైన ఆజ్ఞ ఏదనగా మన పొరుగువారిని ప్రేమించుటయేని యేసు చెప్పెను.

ప్రార్థన

ప్రభువైన యేసూ! నీవాక్యమును మాకిచ్చినందుకు కృతజ్ఞతలు. నీ వాక్యమును అనుసరించుట మాకు బోధించి మమ్మును బలపరచుము. మేము పాపము చేసినప్పుడు మా పాపములనుండి యేసుద్వారా మమ్మును క్షమించుము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

1 యోహాను 5:3

"మనము ఆయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట."

# బైబిల్ లోని జీవులు

## గుడ్లగూబ



గుడ్లగూబ మనకు ఎంతో మంచి మిత్రుడు. మన గృహములకు మరియు మన ఆహార ధాన్యాలకు ఎంతో చేటును కలిగించే ఎన్నో క్రిములను గుడ్లగూబ తినును. ఈ గుడ్లగూబ యొక్క అరుపు ఎవరినో పిలుచుచున్నట్లుగా ఉండును. దాని అరుపు "ఎవరు" అని ప్రశ్నించినట్లుగా ఉండును.

ఈ కథలో యేసును ప్రశ్నలు వేయుచున్న బోధకులు ఈ గుడ్లగూబమాదిరిగానే యున్నారు.

# రోమా 13:8-10

## ప్రేమ

[8]తోటి వాళ్ళను ప్రేమిస్తే ధర్మశాస్త్రాన్నంతా అను
సరించినట్లే కనుక ఇతర్లను ప్రేమించటం అనే
ఋణంలో తప్ప మరే ఋణంలో పడకండి. [9]“వ్యభి
చారం చెయ్యరాదు; హత్య చెయ్యరాదు; దొంగతనం
చెయ్యరాదు; ఇతర్లకు చెందిన వాటిని ఆశించరాదు”*
అనే మొదలగు ఆజ్ఞలన్నీ, “నిన్ను నీవు ప్రేమించు
కొన్నంతగా నీ పొరుగు వాణ్ణి ప్రేమించు” అనే ఆజ్ఞలో
మిళితమై ఉన్నాయి. [10]ప్రేమ పొరుగు వానికి హాని
కలిగించదు. కాబట్టి ధర్మశాస్త్రం సాధించాలి అనుకొన్న
దాన్ని ప్రేమ సాధిస్తుంది.

Translated by CLCI Bible College - Nidubrolu